ప్రాణభిక్ష పెట్టాల్సిన ఒక డాక్టరే నిర్లక్ష్యంతో ఏంచేసింది?

# గంటి వెంకట రమణ కథ

# ప్రాయశ్చిత్తం

గతుకుల రోడ్డు మీద బండి ప్రయాణం ప్రాణాంతకంగా వుంది సుభద్రకి. బండి కుదుపుకి కడుపు చేత్తో పట్టుకుని భర్త వైపు భయంభయంగా చూస్తోంది. అప్పటికే కృష్ణమూర్తి బండివాడితో తొంభైసార్లు చెప్పాడు 'జాగ్రత్తగా పోనీయ్ రా రాముడూ! నాకే ప్రాణం పోతోంది' అని.

అందుకు వాడు 'ఆయ్' అన్నాడు వినయంగా.

ఈసారి పెద్ద గోతిలో పడింది బండి. పళ్ళ బిగువున బాధని దాచుకోలేకపోయింది సుభద్ర. 'అమ్మా' అని వెర్రి కేక పెట్టింది.

ఆ కేకకి గుండె బద్దలైనట్లయింది కృష్ణమూర్తికి. బండిరాముడు వులిక్కిపడ్డాడు. బండి దిగి గోతిలో దిగపడ్డ చక్రాన్ని పైకి తీయబోతూంటే ఒకపట్టాన నెలవడంలేదు

కృష్ణమూర్తి కూడా బండిలోంచి క్రిందికి దూకేశాడు. అతనూ ఓ పట్టు పట్టగానే బండి కాస్త బాగున్న దారిమీదకి వచ్చింది.

'మీరెక్కండి బాబయ్యా!' అన్నాడు బండి రాముడు.

కృష్ణమూర్తి బండిలో ఎక్కి కూర్చున్నాడు. సుభద్ర కన్నీళ్ళు బుగ్గలమీద చారికలు కడుతున్నాయి.

'నేను ముద్దుగా చెప్పాను సుభద్రా! నా మాట విన్నావుకాదు. ఎవరైనా పట్నంలోవుండి పురుడు పోసుకుంటారు. నువ్వు కాదని ఈ పల్లెటూరికి వచ్చావు. ఓ ఆసుపత్రి అందుబాటులో లేదు. ఓ మంచి డాక్టరైనా లేడు ఇక్కడ. ఇలా ఇంకా ఎంత దూరం ప్రయాణం చేయాలో...

'ప్లీజ్' సుభద్ర అతన్ని వారించింది.



కృష్ణమూర్తి చిన్నగా నవ్వాడు! సీతమ్మ వారిలా వనవాసం కోరుకున్నావు పిచ్చిదానా! పట్టి మనిషివి కావని నీకేం కోరిక వుందో అని అడిగి పొరపాటు చేశాను నేను. అక్కడికి నేనో రాములవారిని అయినట్లు...

సుభద్ర నిట్టూర్చింది. మెత్తగా పరిచిన గడ్డమీద తెల్లని దుప్పటి పరిచారు. దానిమీద ఓ పక్కకి వత్తిగిలిపడుకున్న సుభద్ర బాధనం

...తా మరచిపోయి నెమ్మదిగా అంది. ఈ గడ్డి వాసన ఎంత బాగుందో చూడండి. ఈ పొలాల పరిమళం నాకు ఎంతో తృప్తి ఇస్తోంది. ఇటువంటి ప్రశాంత వాతావరణం లో వుండి ప్రసవిస్తే నిర్మలమైన బిడ్డలు పుడతారని నా నమ్మకం'

కృష్ణమూర్తి ఆమె వైపు చూశాడు. పచ్చని దబ్బ పండు ఛాయతో నిండు మనిషి కావడంవల్ల చూస్తూంటే మరీ మరీ చూడా లనిపిస్తోంది.

సుభద్ర కొద్దిగా తల పైకెత్తి కరిగిపోతు న్న దారిని అపురూపంగా మనసు పొరల్లో భద్రపరచుకుంటోంది.

రాముడు వీళ్ళ సంభాషణకు దూరంగా గొంతెత్తి పాడుతున్నాడు. గోదావరి వొడ్డుమీం చి పరిగెడుతున్న ఎడ్ల మెడలో మువ్వలు శ్రావ్యంగా వినిపిస్తున్నాయి. దూరంగా పడవ వాళ్ల జానపదాలు ఆలపిస్తున్నారు.

అక్కడక్కడ గుడిసెల్లోంచి తంపడేసిన తేగల వాసన ముక్కు పుటాల్ని తాకుతోంది . అంతేకాదు. కొబ్బరి మట్టలు కాలుతున్న సుగంధం ప్రకృతినంతా ఆక్రమించుకుం టోంది.

ఓ వైపు నెమ్మదిగా అటువైపు దిగంతా ల్లోకి కృంగిపోవాలన్న తొందరలో సూర్యుడు పరుగు పెడుతున్నాడు. మరో వైపునుంచి పడవకి తెరచాప కట్టినట్లు నల్లని సంధ్యచీక ట్లు నెమ్మదిగా ఆక్రమించుకుంటున్నాయి.

'ఇంకా ఎంతసేపు పడుతుంది రాము డూ!'' కృష్ణమూర్తి అడిగాడు. రాముడు తల తిప్పి వచ్చేశామండి. అల్లదిగో ఆ మలుపు తిరగ్గానే డాక్టర్ గారిల్లు వచ్చేస్తుందం డి. మరో ఐదు నిమిషాలు ఓపిక పట్టారం టే మనం అక్కడుంటామండి అని చెప్పా డు.

నొప్పులవల్ల మూలుగుతోంది సుభద్ర.

'మనం మీ అమ్మని కూడా మనతో తీసుకురావలసింది' అన్నాడు అతను.

సుభద్ర కళ్ళు తెరచి మళ్ళీ మూసుకుం ది.

ఆ ఎగుడుదిగుడు ప్రయాణంలో అరగంట తరువాత 'హాస్పిటల్' ముందు బండి ఆగింది. సుభద్రకి మాగన్నుగా నిద్రపట్టింది. బండివాడు గంట కొట్టగానే హాస్పిటల్‌లోంచి పనివాళ్ళు బయటికివచ్చా రు.

వాళ్ళు సంగతి గ్రహించి లోపలికెళ్ళి స్ట్రైచర్ తీసుకువచ్చారు. నలుగురూ కలిసి సుభద్రని స్ట్రైచర్‌మీదకి చేర్చారు.

బండివాడికి డబ్బులిచ్చి పంపేశాడు కృష్ణమూర్తి. అతను మళ్ళీ వస్తానని చెప్పి వెళ్ళిపోయాడు.

కృష్ణమూర్తికి వూరు కొత్త. అయినా అతనికి పెద్ద భయం ఏమీ లేదు. అందరితో కలిసిమెలిసి ఉంటాడు. కనుక కొత్త పాతా భేదం లేదతనికి.

లేబరు రూమ్‌లోకి తీసుకెళ్ళిన పనివా ళ్ళు అతని దగ్గరికి వచ్చి చేయి చాపారు. అతను జేబులోంచి పర్సుతీసి వాళ్ళకి తోచిం ది ఇచ్చాడు.

'డాక్టర్ గారి చేయి మంచిదండి. మీరేం బెంగెట్టుకోనక్కర్లేదు. మరో గంటకల్లా తల్లీ పిల్లా మీ ముందుంటారు అన్నారు. కృష్ణ మూర్తి తలెత్తి హాస్పిటల్ వైపు చూశాడు.

విశాలంగా వున్న ఆ హాల్లో ఇంకా నలుగురైదుగురు బెంచీలమీద కూర్చున్నారు

వాళ్ళు కూడా అసహనంగా కదులుతున్నట్లనిపించింది అతనికి.

శుభ్రంగా అధునాతనంగా కట్టించినట్లు కనబడుతోంది. అతను నిశితంగా గమనిస్తున్నాడు. అతని పక్కగా వచ్చిన నర్స్ అంది! మీరీ ఫారమ్ పూర్తిచేసి సంతకం చేసి ఇవ్వండి.

అతను ఆమె అందించిన ఫారాన్ని తీసుకున్నాడు. సాధారణంగా ప్రతీ హాస్పిటల్‌లోనూ జరిగే కార్యక్రమమే అది. అతను సంతకం చేసి ఆమె చేతికి ఇస్తూ డాక్టర్ లేరా? అని అడిగాడు.

'వస్తారు. పేషెంట్స్‌ని చూస్తున్నారు' అని చెప్పిందామె.


అతను మరి మాట్లాడలేదు. జేబులోంచి సిగరెట్ పాకెట్ అగ్గిపెట్టె తీశాడు. అక్కడే వెలిగించుకోవాలనుకుని బాగుండదని వరండా దాటి ఇవతలికి వచ్చాడు.

అతను సిగరెట్ వెలిగించి ఓసారి గట్టిగా పీల్చాడు. అతని చెవుల్ని బ్రద్దలు చేస్తూ సుభద్ర పెట్టిన కేక వినిపించింది. అతను చప్పున పరిగెత్తుకుంటూ లోపలకి వచ్చాడు.

అక్కడ అతనికి ఎవరూ కనిపించలేదు. లేబర్ రూములోంచి అరుపులు వినిపిస్తున్నాయి. సుభద్ర కెవ్వుమంటూన్నప్పుడల్లా కృష్ణమూర్తి చిగురుటాకులా కంపించి పోతున్నాడు. చేతిలో సిగరెట్ దూరంగా విసిరేశాడు. రెండు చేతులూ జోడించి కనిపించని దేవుడికి వినిపించేలా ప్రార్థిస్తున్నాడు. ఆరు బయట ఆకాశంలో ఒక్క చుక్క కూడా కనిపించడంలేదు.

అమావాస్యలా కారుచీకట్లని కాటుకలా పులుముకున్నట్లుంది ఆకాశం అంతా. నల్లని ఆకాశం మృత్యుకుహరంలా భయంకరంగా రాబోయే విపత్తుకు ముద్రలా కనిపిస్తోంది.

అటువైపు రెప్పవేయకుండా చూస్తుంటే గుండె జల్లుమంది అతనికి. భగవంతుడా నా సుభద్రని నాకు కాకుండా చేయకు! అనుకుంటున్నాడతను. తనకి తోచిన విధంగా



మొక్కుకుంటున్నాడు.

అప్పటికే నిలబడలేక పక్కనే వున్న పిట్ట గోడమీద చతికిలపడ్డాడు. దూరంగా గంటలు వినిపిస్తున్నాయి. ఒకటి, రెండు మూడు అతనికి దుఃఖం వస్తోంది.

సుభద్రని పెళ్ళి చేసుకోవడం, పట్నం తీసుకువెళ్ళి కాపురం పెట్టడం అతనికి సినిమా రీలు కళ్ళముందు కదులుతున్నట్లు కనిపిస్తోంది. అతనికి అంతక్రితం జీవితం లేదు. అప్పుడు.. అంటే సుభద్రని పెళ్ళి చేసుకున్నప్పుడే పునర్జన్మ ఎత్తాడు. అతను అంతవరకూ బ్రతికున్న శవంలా, నడుస్తున్న అస్థిపంజరంలా బ్రతికాడు.

అతని ఆరడుగుల అందమైన శరీరం చూసే వాళ్ళని దిగ్భ్రాంతుల్ని చేసేదేమో కానీ అతన్ని ఎరిగిన వాళ్ళకి మాత్రం అతను ఎక్స్‌రే తీసిన అస్థిపంజరంలానే కనిపించేవాడు. అతనికి యూనివర్సిటీ ఇచ్చిన ఇంజనీరింగ్ డిగ్రీ తాలూకు అక్షరం ముక్క కూడా మెదడులో లేదు. అతను తిన్న దెబ్బ అతన్ని పిచ్చివాడిని చేసింది. ఎందుకూ పనికిరానివాడిని చేసింది. అతను ఈ విషయాల్ని ఎరగడు. ఎవరూ అతనికి గుర్తు చేయరు. అతను కూడా ఆసక్తి చూపించడు.

అతను తలెత్తి చూశాడు.

లేబర్ రూమ్ తలుపులు తెరుచుకున్నాయి. సుభద్రకి పురుడు వచ్చిన జాడలేమీ కనిపించడంలేదు. ఒక్కసారి సుభద్ర దగ్గరికి వెళ్ళాలనిపించి లేచి అడుగు ముందుకు వేసి తక్కున ఆగిపోయాడు అతను.

అతన్ని ఆపేసిన ఆమె డాక్టర్ వనమాల. అతను జాగ్రత్తగా అడుగులో అడుగు వేస్తూ ఆమెని సమీపించాడు. డాక్టర్ వనమాల అతనివైపు చూసి నివ్వెరపోయింది. 'నువ్వు.. కృష్ణమూర్తీ నువ్విక్కడ... ఇక్కడికెలా వచ్చావు? నువ్వు.. నువ్వేనా?' అని అడిగింది నమ్మలేనట్లుగా.

కృష్ణమూర్తి జ్ఞాపకాల గొలుసులు తెగడం ప్రారంభించాయి. అయినా అతను వాటిని లెక్క చేయకుండా 'నా భార్యకెలావుంది డాక్టర్' అని అడిగాడు.

వనమాల టైమ్ చూసుకుంది. 'ఆవిడ నీ భార్యా' అని అడిగింది

అతను తల వూపాడు.

'ఆమెకి ఇప్పుడే డెలివరీ కాదు. ఇంకా టైమ్ తీసుకుంటుంది. ఎ వెరీగుడ్ హెవీ బేబీ అయివుండచ్చు..

'డాక్టర్'

'నథింగ్ టు వరీ. ఇలా కాన్పు కొంచెం కష్టమైనప్పుడు పేషెంట్ తట్టుకోలేక పోవడం సహజమే. నువ్వేమీ కంగారుపడకు...

'అయ్యో! బాధతో అది ప్రాణాలు బిగపట్టుకుంటోంది. మీరేమైనా చేయండి డాక్టర్. ఎంత డబ్బు అయినా ఫరవాలేదు. ఆమెను రక్షించండి అతను ఆవేశంగా ఆమె చేతులు పట్టుకున్నాడు.

వనమాల అతనివైపు ఆశ్చర్యంగా చూస్తోంది. చాలావరకు సర్దుమణగడంవల్ల అప్పటివరకూ బెంచీల మీద కూర్చుని మీనమేషాలు లెక్కపెట్టుకుంటున్న వాళ్ళందరూ వెళ్ళిపోయారు. కృష్ణమూర్తి వచ్చిన ఇంతసేపట్లో పదిమందికి పిల్లలుపుట్టారు. సుభద్రే దారీ తెన్నూ కనిపించక అల్లాడిపోతోంది.

వనమాల అతన్నిపక్కనే వున్న కుర్చీలో

కూర్చోబెట్టింది. అక్కడే వున్న మరో కుర్చీ దగ్గరికి జరుపుకుని తనూ కూర్చుంది.

'అక్కడ అది చావు బ్రతుకుల్లో వుంటే మీరేమిటి ఇంత తాపీగా కూర్చున్నారు. ఏదో ఒకటి చేయండి డాక్టర్. నా భార్య నాక్కావాలి. పిల్లవాడు లేకపోయినా ఫర్వాలేదు అన్నాడు ఆవేశంగా.

వనమాల గంభీరంగా మారిపోయింది! కృష్ణమూర్తి నువ్వు బాగా చదువుకున్నవాడివి పూర్తిగా ఇల్‌ట్రీట్‌గా బిహేవ్ చేయకు.

'ఇంకా టైమ్ వుంది. కొంచెం ఓపిక పట్టు. ఇంతకీ నన్ను నువ్వు నిజంగా గుర్తుపట్టలేదా? అని అడిగింది.

కృష్ణమూర్తి విషాదంగా నవ్వాడు. సమాధానం చెప్పలేదు. అతనికి అప్పటికప్పుడు అక్కడి

నుంచి పారిపోవాలని వుంది. కానీ సుభద్రని వనమాల పరంచేసి మాత్రం వెళ్ళలేకపోతున్నాడు.

'నామీద నీ కోపం ఇంకా పోలేదా కిట్టూ' వనమాల నెమ్మదిగా అడిగింది.

కృష్ణమూర్తి తల వెనక్కి వాల్చి కళ్ళు మూసుకున్నాడు.

'నిన్ను మరచిపోలేను మాలా! నీ చుట్టూ భూప్రదక్షిణం చేసినట్లు చేసాను! నీ కోసం నా సర్వం పోగొట్టుకున్నాను.'

'నీ ప్రేమ ప్రవాహంలో కొట్టుకుపోబట్టే ఆ సంవత్సరం మెట్రిక్‌లో క్లాసు తెచ్చుకోలేకపోయాను. చిన్నప్పటినుంచీ నువ్వు నాకేదో అవుతావనే భ్రమలో నీతోడిదే లోకం అనుకున్నాను. నువ్వు రాసిన ప్రేమ లేఖలు 'కామా, ఫుల్‌స్టాప్'తో సహా నాకింకా గుర్తే.

అటువంటి నువ్వు ప్రేమ గురించి ఏం చెప్పావో నేను మరచిపోతానా చెప్పు.

ప్రేమించాను. పెళ్ళి చేసుకుందాం అని నిన్ను అడిగినప్పుడు నువ్వు నవ్విన నవ్వు నాకింకా గుర్తే.

వనమాల అతన్నే చూస్తూ అంది! 'నీపట్ల నేను నిర్దయగా ప్రవర్తించాను కృష్ణమూర్తీ. నన్ను క్షమించు. ప్రేమ వేరూ, ఆకర్షణవేరూ అనే విషయాల్ని నేనంతగా పట్టించుకోలేదు. నీ ప్రేమ నాకు విచిత్రంగా తోచడానికి కారణం చంద్రశేఖరం



## లెటర్

"అక్క పుస్తకంలో లవ్ లెటర్ దొరికింది నాన్నా" తండ్రికి అందించాడు రాము.

ఎలాగైనా తప్పించుకోవాలనుకున్న లలిత "లవ్‌లెటర్ అంటే ఏమిటి నాన్నా!" అమాయకంగా అడిగింది.

—డి. కేశవరావు (గంగురేగువలస)

. చంద్రశేఖరం ఆకర్షణలో పడి చేతులారా నిన్ను దూరం చేసుకున్నాను. అతన్నే నమ్ముకున్నాను. అతని చుట్టూ తిరిగి నిన్ను అలక్ష్యం చేసాను.'

'కృష్ణమూర్తీ! ఆ వేళ నువ్వు నా చెంపమీద ఒకటిచ్చి పెద్దవాళ్ళముందు నే వ్రాసిన ఉత్తరాలు పరిచి వుంటే ఇవాళ ఇలా ఒంటరిగా వుండిపోయేదాన్ని కాదు. నన్ను అర్థం చేసుకో కృష్ణమూర్తీ!

అతను కళ్ళు తెరిచాడు.

వనమాల కళ్ళు ఎర్రగా రక్తాన్ని చిందిస్తున్నట్లున్నాయి. ఆమె కంటి కొనలు తొణకకుండా జాగ్రత్త పడుతోంది. అతనో చిన్న ఓదార్పు మాట చెప్పి వుంటే కట్టలు తెంచుకున్న వరద గోదారిలా అయిపోయేది.

ఆమె కంఠం వొణుకుతోంది. మాటలో నిజాయితీ కనిపిస్తోంది. బేలగా అతనిముందు కొంగు పరచి ప్రేమభిక్ష కోరుకుంటోంది. పశ్చాత్తాపంతో దగ్ధమైపోతోంది ఆమె.

కృష్ణమూర్తి లేచి సరిగా కూర్చున్నాడు.

హాస్పటల్ ఆవరణలో ఓ వైపు భార్య చితిమంటల్లో వున్నట్లు ఆక్రోశిస్తూ వుంటే చిన్ననాటి ప్రేయసితో కరిగిపోయిన గతాన్ని తిరిగి తవ్వుకోవాలనిపించడం లేదతనికి.

'డాక్టర్ ముందు నా భార్య సంగతి చూడండి'

వనమాల తృళ్ళిపడింది. చర్నాకోలతో ఝుళిపించినట్లుంది అతని స్వరం. ఆమె తీగలా అల్లాడిపోయింది. తేరుకునేందుకు ఐదు నిమిషాలు పట్టింది.

'ఇంకా బైప్, కాలేదు కొంచెం వోపిక పట్టు' అంది.

అతనామె వైపు తీక్షణంగా చూసాడు. మరోసారి చుట్టూ చూసాడు. అక్కడ ఎవ్వరూ లేరు. అర్ధరాత్రి దాటడంవల్ల చాలా లైట్లు ఆర్పేశారు. జీరో వాల్ట్ బల్బ్ కాంతి సరిగా ప్రసరించడంలేదు.

'నీవల్లకాకపోతే చెప్పు వనమాలా! నువ్వు నన్ను తప్పుపట్టాలని చూస్తున్నావు. నీ కోపం నా ఒక్కడిమీదే చూపించు. అంతేగానీ మన ఇద్దరిమధ్యా అభేధ్యమైన గోడలా వుందని సుభద్రని చంపేయకు ప్లీజ్' అన్నాడు.

వనమాలకి మొహం మీద మొత్తినట్లయింది.

'నేను... నేను నా పేషంట్‌ని చంపుతానా? అంత దిగజారిపోయా ననుకున్నావా నువ్వు' ఆమె అక్కడినుంచి మెల్లగా వెళ్ళిపోయింది.

అతను భార్య కేకలు వినలేక చెవులు మూసుకున్నాడు.

తెలతెలవారుతుండగా అతన్ని తట్టి లేపింది నర్స్; 'మీకు బాబు పుట్టాడు'.

'నా సుభద్ర' అతను వులిక్కిపడుతున్నట్టు అడిగాడు.

నర్సు మొహం తిప్పుకుంది.

కృష్ణమూర్తి లేచి నిలుచున్నాడు. ఆరడుగుల కృష్ణమూర్తిలో నిద్రపోయిన రాక్షసుడు నెమ్మదిగా ఒళ్లు విరుచుకున్నాడు. అతను ఒక్కో అడుగు భీకరంగా వేస్తూంటే భూమి కంపించినట్లు అవుతోంది. అతను తిన్నగా వనమాల గదిలోకి వెళ్లాడు.

వనమాల టేబిల్‌మీద చేతుల్ని ఆన్చి

తల పెట్టుకుని కళ్ళు మూసుకుంది. అలసి పోయిన కళ్ళు నిద్రలోకి జారినట్లున్నాయి.

కృష్ణమూర్తి ఆమెవైపు చూసి ఆమె జుట్టును అందుకున్నాడు. అతని బలానికి ఆమె తృళ్ళిపడి లేచి నిర్ఘాంతపోయింది.

'ఏదీ... నా సుభద్రనేం చేశావు? చంపేశావు అవునా? రాక్షసీ నువ్వు డాక్టర్వి కావు హంతకివి. నిన్ను తిరిగి పెళ్ళి చేసుకుంటాననే కదూ నువ్వా పనిచేసింది.

'కృష్ణమూర్తీ!' వనమాల నిద్రమత్తు వదిలిపోయింది. ఆమె కాలింగ్ బెల్ను అందుకోబోయింది. అతను దాన్నిచేతిలోకి తీసుకుని గురిచూసి అద్దాల కిటికీమీద విసిరేసాడు.

భళ్ళున శబ్దం చేస్తూ సీసం ముక్కలన్నీ జలజలా రాలాయి. అతనామెని గట్టిగా గుండెలకి అదుముకున్నాడు. ఆమె తలని పైకెత్తనీయకుండా వూపిరి ఆడేందుకు అవకాశం ఇవ్వకుండా దగ్గరికి తీసుకుంటున్నాడు

అతని పిచ్చి ఆవేశానికి వనమాలకి వూపిరి ఆగిపోతున్నట్లుగా వుంది. అతని కౌగిలి ఇనుప చట్రంలా వుంది. ఆమె బలాన్నంతా కూడదీసుకుని ఒక్క తోపు తోసింది. అతను దూరంగా తలుపుమీద పడ్డాడు. అతను క్రమంగా నీరసించిపోయాడు.

వనమాల గదిలో శబ్దం విని నౌకర్లు వచ్చారు. అతన్ని పక్కరూమ్లో వున్న బెడ్మీదకి చేర్చారు.

ఇంత జరిగేకగానీ తెల్లవారలేదు. తెల తెలవారుతుంటే రాముడు బండిలో సుభద్ర తల్లీ, తండ్రీ, అన్నా వదినా దిగారు.


రాముడు ముందుకు వచ్చి డాక్టర్ని అడిగాడు. వనమాల చెప్పింది విని అందరూ ఒక్కసారి ఘొల్లుమన్నారు.

ఆమె పక్కకి తప్పుకుంది....

రోజూ మాదిరిగా ఈవేళ కూడా టిఫిన్ తీసుకుని హాస్పిటల్కి వెళ్ళి అతన్ని చూసింది వనమాల.

అతని గడ్డం మాసిపోయింది. చూపుల్లో కాంతిలేదు. వున్నట్లుండి నవ్వుకుంటున్నాడు. అంతలోనే ఏడుస్తున్నాడు.

వనమాల ప్రాక్టీసుని హైదరాబాద్కి




## లక్ష ఏళ్ళ బాడుగ

ఐర్లాండ్ రాజధాని డబ్లిన్ నగరంలోని పశువుల మార్కెట్కు యజమాని జాన్ జేమ్సన్. అతడు ఆ మార్కెట్టులోని కొంతభాగం ఆ నగర పాలక సంస్థకు లక్ష సంవత్సరాలకు బాడుగకు ఇచ్చాడు. కాంట్రాక్టు ప్రకారం ఆ బాడుగ ఒప్పందం క్రీ.శ.1,01,863 జనవరి 21వ తేదీ వరకూ ఉంటుంది.

—ఎస్.రమేశ్ చక్రవర్తి

మార్చేసింది. కృష్ణమూర్తి మెంటల్ హాస్పిటల్లో వున్నాడు. అతన్ని చూసేందుకు ఎవరూ రారు. వనమాల మాత్రం తప్పించుకోలేక పోతోంది.

ఆ రాత్రి... కృష్ణమూర్తిని చూశాక తిరిగి జీవితంలో ఆశని పెంచుకుంది తను. తన స్థానాన్ని ఆక్రమించుకుంది సుభద్ర అనే ఆలోచించింది కానీ చేతులారా తనే తన జీవితాన్ని నాశనం చేసుకుందని ఆలోచించలేక పోయింది.

కృష్ణమూర్తి ప్రేమని కాదని పెళ్ళి చేసుకుని కూడా ఆ మంగళ సూత్రాన్ని అతని మొహంమీద గిరాటువేసి చంద్రశేఖరంతో లేచిపోయింది.

చంద్రశేఖరం తన్ని తగలేశాక కృష్ణమూర్తి కోసం చూస్తే అతను తన కోసం పిచ్చివాడై పోయాడని చెప్పారు.

అతన్ని కలుసుకోలేకపోయింది.

స్త్రీ ఎంత ఓరిమి వహిస్తుందో అంత ఈర్ష్యలో భగ్గుమంటుందని తనకే తెలియదు.

తన సొత్తుని దోచుకుందన్న ఉక్రోషంతో ఒక డాక్టరైవుండి కూడా సామాన్యురాలై ప్రాణభిక్ష పెట్టాల్సిందిపోయి నిర్లక్ష్యంతో కావాలనే సుభద్ర చావుకి కారకురాలైంది.

ఏ న్యాయస్థానం పట్టుకోలేనంత పగద్బందీగా సుభద్రని చంపేసింది.

వనమాల పశ్చాత్తాపంతో కుమిలిపోతోంది.

పాపభీతితో తల్లడిల్లిపోతోంది.

కృష్ణమూర్తి ఆమెవైపు తీక్షణంగా చూసాడు. అతని కళ్ళు క్రమంగా ఎర్రబడుతున్నాయి. అతని చేతిలో ఆమె పెట్టిన అన్నంముద్ద వుంది. అతను గురిచూసి ఆమె మొహం మీదికి విసిరేసాడు.

కృష్ణమూర్తికి ఏవీ జ్ఞాపకం లేదు. అతను అసలు మనిషిలా ప్రవర్తించడు. కానీ... వనమాలని మాత్రం మరచిపోవడం లేదు. ఆమె గొంతు అతని రెండు చేతుల్లోనూ బిగుసుకుంటోంది.

అక్కడున్న వార్డ్‌బోయస్ పరిగెత్తుకుని వచ్చి అతన్ని దూరంగా జరిపారు. వనమాల కళ్ళు తెరచి నిట్టూర్చింది. అతను అరుస్తున్నాడు.

ఆ అరుపులు అంతకంతకు దూరం అవుతున్నాయి. వనమాల వూపిరి అందక కొట్టుకుపోతున్నప్పుడు ఒక్కసారి ఆక్సిజన్ ఇచ్చి వుంటే...

వనమాల ఈ జన్మకి మరచిపోదు. తనను తాను మభ్య పెట్టుకుంటున్నట్లు 'నాకూ ఒక మనసుంది' అని సరిపెట్టుకుంటుంది. ఆమె బయలుదేరుతూంటే డాక్టరు వచ్చి అన్నాడు. 'మీరింక ఇప్పట్లో శ్రమపడి రావద్దు. మేం చూసుకుంటాం'

ఆమె ఏడవలేని నవ్వుతో 'నాకేం శ్రమ ఆయన నాకు పరాయివాడు కాదు కదా' అని సమాధానం ఇచ్చింది. ఏదో ఓ రోజు అతని చేతిలోనే చావాలనీ, ప్రాయశ్చిత్తం చేసుకోవాలనీ కోరుకుంటోందో ఏమో...



*